క్లుప్తంగా

రాజాలను కలిసిన ఎంపీ వేమిరెడ్డి



సాయికృష్ణతో మాట్లాడుతున్న వేమిరెడ్డి

సైదాపురం : పట్టణంలోని వెంకటగిరి ప్యాలెస్‌లో ఆదివారం మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్రను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిశారు. కొద్దిరోజుల క్రితం సాయికృష్ణ యాచేంద్ర శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో సాయికృష్ణను పరామర్శించారు.

జోరుగా కులగణన



సర్వే చేస్తున్న సిబ్బంది

సైదాపురం : మండలంలోని 19 గ్రామ సచివాలయాల పరిధిలో మూడు రోజుల నుంచి కులగణనను వలంటీర్లు, సచివాలయం సిబ్బంది చురుగ్గా చేపట్టారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులగణనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి సర్వేను పక్కాగా నిర్వహించాలని కోరారు. తద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులను పూర్తిగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సర్వేకు ఎటువంటి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

సిమెంటు రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విష్ణుప్రియ

రాపూరు: మండలంలోని శానాయిపాళెం, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, తాతిపల్లి ఎస్సీకాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఆదివారం తాతిపల్లి సర్పంచ్ విష్ణుప్రియ పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ సచివాలయం పరిధిలో జీజీఎంపీ నిధులు రూ.16 లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే ఆదురుపల్లిలో రోడ్లు నిర్మిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన రామాలయాలు



తమ్మినపట్నంలోని కోదండరాముని ఆలయం

చిల్లకూరు : రామ జన్మభూమిలో సోమవారం బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ చేపట్టనున్న నేపథ్యంలో ఆదివారం నుంచే పలు రామాలయాల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టారు. భజనలు చేస్తున్నారు. తమ్మినపట్నంలో ఉన్న కోదండరామ స్వామి ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి భజనలు, సంకీర్తనలు చేపట్టారు. బల్లవోలులోని రామాలయంలో మారం రెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భజనలు చేస్తున్నారు. వరగలిలోని కోదండరామస్వామి, కడివేడులోని రామాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు స్థానికులు తెలిపారు.

వైభవంగా గొబ్బెమ్మ ఊరేగింపు



రాపూరులో గొబ్బెమ్మను ఊరేగిస్తున్న మహిళలు

రాపూరు : మండల కేంద్రమైన రాపూరులోని పరమటి అగర్తలో ఏర్పాటు చేసిన గొబ్బెమ్మ ఆదివారం ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గొబ్బెమ్మను ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో కొలువుదీర్చి వివిధ ఆభరణాలు, పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని మహిళలు తలపై ఉంచుకుని గొబ్బెమ్మ పాటలు పాడుకుంటూ నృత్యాలు చేస్తూ పెద్ద చెరువు వద్దకు తీసుకువచ్చారు. అనంతరం నిమజ్జనం చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

పెళ్లకూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. తాళ్వాయిపాడులో ఆదివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో 2.7 లక్షల గ్రామాలను ఎంపిక చేసి అర్హులకు పథకాలు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదరికం లేని దేశాన్ని రూపొందించడమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. గిరిజన, దళిత కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధించేందుకు మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎంపీడీవో సురేష్‌బాబు, పార్టీ మండల అధ్యక్షుడు మురళి, ఏపీఎం మునిరాజ, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన నాయుడుపేట

- అభిమానుల కేరింతలు, నేతలపై పూల జల్లు
- సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి, నాయకులు

నాయుడుపేట : పట్టణంలో ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతమైంది. పార్టీ అగ్ర నాయకులకు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో నాయుడుపేట వీధులు కిక్కిరిసాయి. దీంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది. ఎంపీ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డి, డిప్యూటీ సీఎంలు కళత్తూరు నారాయణస్వామి, షేక్ అంజాద్‌బాషా, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని పిచ్చిరెడ్డితోపు విజయగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్రగా సాధికార యాత్ర సభా వేదిక వద్దకు చేరుకున్నారు. వారికి స్థానిక నేతలు గజ మాలలు వేసి స్వాగతం పలికారు. స్థానికులు మిద్దెలపై నుంచి పూల వర్షం కురిపించారు. గాంధీ మందిరం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, పార్టీ మండల అధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, కామిరెడ్డి రాజారెడ్డి, కౌన్సిలర్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పర్వతరెడ్డి కవిత, ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ అనీల్‌కుమార్‌రెడ్డి తదితరులు శాలువాలతో సత్కరించారు. అలాగే పెళ్లకూరు జెడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, ఓజిలి ఎంపీపీ గద్దం అరుణమ్మ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాతగత పలికారు. మేనకూరు, చిగురుపాడు, తిమ్మాజికండ్రిగ, ద్వారకాపురం, భీమవరం ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మేనకూరు సెజ్‌లో పని చేసే కార్మికులు సైతం సాధికార యాత్రలో భాగస్వాములయ్యారు. అలాగే పట్టణంలోని అమరా గార్డెన్, అగ్రహారపేట, లోతువానిగుంట, ఎల్ఏ సాగరం, బేరిపేట, పడమటవీధి, తుమ్మూరు, రాజగోపాలపురం ప్రాంతాల నుంచి విశేషంగా జనం తరలివచ్చారు. గడియారం సెంటర్ వద్ద పార్టీ నేతలకు దిష్టితీశారు. పోలేరమ్మ ప్రసాదాన్ని ఆలయ చైర్మన్ గందవల్లి సిద్ధయ్య, పసల హరిబాబు అందజేశారు. అనంతరం పెద్ద దర్గా కూడలి ప్రాంతంలో నలువైపుల నుండి చేరుకున్న జనం టపాకాయలు పేల్చి సందడి చేశారు. రాజగోపాలపురం, ఓజిలి, పెళ్లకూరు, నాయుడుపేట మండలం కల్లిపేడ, అయ్యప్పరెడ్డి పాళెం ప్రాంతాల నుండి వచ్చిన బీసీలు నేతలు ఏఎంసీ మాజీ చైర్మన్ ఒట్టూరు రాధాకిషోర్ యాదవ్ శాలువా, పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. జువ్వలపాళెం, కారుమంచివారి కండ్రిగ, విన్నమాల, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాత బస్టాండ్ నాలుగు కూడళ్లు జనసంద్రమయ్యాయి. నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, కలికి మాధవరెడ్డి, టీఎంఆర్ గ్రూపు అధినేత మోహన్‌రెడ్డి నేతలను స్వాగతించారు.

మధ్యాహ్నం రెండు నుంచే..

తడ, సూళ్లూరుపేట, నాయుడుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు, ఓజిలి మండలాల నుంచి ప్రజలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి తరలిరావడంతో నాయుడుపేట కూడలి కిటకిటలాడింది. బాణసంచా పేలుళ్లు, డప్పులు, మేళతాళాలతో మారుమోగింది. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.



వైఎస్సార్‌కు నేతల నివాళి



సభా ప్రాంగణానికి పాదయాత్రగా వెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



డీవీ సత్రం నుంచి బస్సు యాత్రకు బయలుదేరిన వైఎస్సార్ సీపీ నాయకులు



ఆలయంలో పూజలు చేస్తున్న విజయసాయిరెడ్డి



ఎంపీ విజయసాయిరెడ్డికి బుద్ధుడి ప్రతిమను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే కిలివేటి



తడ: బైక్ ర్యాలీగా నాయుడుపేట వెళుతున్న నాయకులు, కార్యకర్తలు



సూళ్లూరుపేట నుంచి బైక్ ర్యాలీ చేస్తున్న అల్లూరు అనీల్‌కుమార్ రెడ్డి తదితరులు

పేదల అభ్యున్నతే సీఎం జగన్ లక్ష్యం

ఓజిలి: రాష్ట్రంలో పేదల అభ్యున్నతే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పనిచేస్తున్నారని, అందులో భాగంగానే సామాజిక సాధికారతతో పెద్దపీట వేస్తున్నారని కురుగొండ పీఏసీఎస్ అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి తెలిపారు. నాయుడుపేట పట్టణంలో ఆదివారం చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రకు మండలంలోని మానమాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్‌రెడ్డి, ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మానమాల నుంచి సాధికార సభకు తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్మశాన రోడ్డు సమస్య పరిష్కారం

సైదాపురం : మండలంలోని దేవరవేమూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న శ్మశాన రోడ్డు సమస్యను ఆదివారం వైఎస్సార్ సీపీ నేతలు, అధికారులు పరిష్కరించారు. గ్రామానికి సమీపంలో ఉన్న శ్మశానాన్ని కొందరు ఆక్రమించుకుని వరి, సవక తోట సాగు చేసుకుంటున్నారు. దీంతో శ్మశానానికి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు రాధారెడ్డి, మస్తాన్‌రెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు రెవెన్యూ అధికారులకు విన్నవించారు. అధికారులు కూడా సర్వే చేపట్టి రోడ్డును ఏర్పాటుచేశారు. ఆక్రమణదారులు మళ్లీ వరి పంటను సాగు చేయడంతో శ్మశానానికి పోయేందుకు రోడ్డు లేకుండా పోయింది. ఈ క్రమంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ నేతలు వీఆర్‌వో రఘుకు తెలియజేశారు. వీఆర్‌వో జేసీబీతో శ్మశానానికి వెళ్లేందుకు వీలుగా 30 అడుగుల రోడ్డును ఏర్పాటుచేశారు.



రోడ్డును ఏర్పాటుచేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, వీఆర్‌వో

దివ్యాంగులకు కూరగాయలు, కోడిగుడ్ల పంపిణీ

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఆదివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చెంచు నారాయణ కుమారుడు నీలేష్ జన్మదినం సందర్భంగా కూరగాయలు, కోడిగుడ్లు అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతినెలా 3వ ఆదివారం జేవీవీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, కోడిగుడ్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ ప్రతినిధులు చెంచునారాయణ, విజయ్‌బాబు, రామ్మోహన్‌రావు, పురుషోత్తమరావు, సుబ్రమణ్యం, మురళీసింగ్, మధు, సుబ్బారావు, రాజేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



లెనిన్‌కు ఘన నివాళి

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం కామ్రేడ్ లెనిన్ వర్ధంతిని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించడానికి లెనిన్ అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ప్రపంచంలోని సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర యుద్ధంగా మార్చి విప్లవ విజయాన్ని సాధించింది లెనిన్ మాత్రమేనని కొనియాడారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి సురేష్, నాయకులు చంద్రయ్య, వెంకటరామిరెడ్డి, పామంజి మణి, ఎంబేటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

కోట : అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకలను పురస్కరించుకుని సోమవారం కోటలోని వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు విశ్వహిందూ పరిషత్ నాయకులు విశ్వనాథం, వాసు తెలిపారు. రామనామ జపంతో నగర సంకీర్తన, అన్నదానం, భజనలు, ఆలయ శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కండలేరులో 12.396 టీఎంసీల నీరు

రాపూరు : కండలేరు జలాశయంలో ఆదివారం నాటికి 12.396 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

చిల్లకూరు : మండలంలోని కలవకొండ గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చింతవరానికి చెందిన జోగి శ్రీనివాసులు(45) శనివా రం గూడూరులో పనులు ముగించుకుని బైక్‌లో వెళుతుండగా కలవకొండ వద్ద టిప్పర్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని పేర్కొన్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అమ్మానాన్న ఆశ్రమ నిర్వాహకుడి మృతి



రమాకాంత్ (ఫైల్)

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలో ఉన్న అమ్మానాన్న వృద్ధాశ్రమం నిర్వాహకుడు కె.రమాకాంత్(70) ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి రుయా వైద్యశాలలో మృతి చెందారు. ఆయన వెంకటగిరిలో సుమారు 20 సంవత్సరాలుగా అమ్మానాన్న వృద్ధాశ్రమం నిర్వహిస్తూ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. వెంకటగిరి సామాన్యుడు అంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయన సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ రెండు నెలల క్రితం మృతి చెందారు. రమాకాంత్ మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట పట్టణంలోని అలవల నేత్ర వైద్యశాలలో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మాజీ రోటరీ అధ్యక్షుడు కాపిరెడ్డి రాజారెడ్డి జ్ఞాపకార్థం ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు రోటరీ సభ్యులు తెలిపారు. తిరుపతి ఎస్వీ అరవింద నేత్ర వైద్యశాల వైద్యులు సుమారు 110 మందికి వైద్య పరీక్షలు చేశారు. 25 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వైద్య శిబిరాన్ని కంటి వైద్యులు కె.సాయిబాబా ప్రారంభించారు. రోటరీ సభ్యులు ఏ.దశరథరెడ్డి, అలవల సుధాకర్‌రావు, ఏ.విజయభాస్కర్‌రెడ్డి, వేనాటి ధనుంజయరెడ్డి, వైద్య శిబిరం దాత కాపిరెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

చిల్లకూరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా చిల్లకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఏపీ గురుకుల కళాశాలలోని క్రీడా మైదానాల్లో ఆదివారం మండల స్థాయి చివరి పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలను అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. ఎంఈవోలు సనత్‌కుమార్, రవూఫ్ మాట్లాడుతూ మండల స్థాయిలో క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీల్లో మోమిడి జట్టు, కబడ్డీ, వాలీబాల్‌లో తమ్మినపట్నం జట్టు, ఖోఖోలో ఉడతావారిపాళెం జట్టు విజయం సాధించాయన్నారు. విజేతలు ఈ నెల 24న గూడూరులో నియోజకవర్గ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.



చిల్లకూరు: క్రీడాకారులతో మండల అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు

యువత క్రీడల్లో రాణించాలి

దక్కిలి (బాలాయపల్లి) : యువత క్రీడల్లో రాణించాలని వైఎస్సార్ సీపీ నాయకుడు ముంగర నరేంద్ర తెలిపారు. మండలంలోని జయంపు గ్రామంలో ఆదివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆ గ్రామ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో జయంపు (గల్లీ బాయ్స్) జట్టు విన్నర్స్‌గా నిలిచింది. వారికి ముంగర నరేంద్ర బహుమతిగా రూ.15,016 అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన జయంపు ఏ టీమ్ వెందోటి మహేంద్రరెడ్డి జట్టుకు గొట్టికాడుకు చెందిన వేమూరు సందీప్‌రెడ్డి రూ.7,500లను బహుమతిగా అందజేశారు. ఆర్గనైజర్ దంతం మణి, యూత్ పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

వెంకటగిరి రూరల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అమ్మపాళెం గ్రామంలో నిర్వహించిన అమ్మపాళెం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. 12 రోజుల పాటు జరిగిన ఈ క్రికెట్ పోటీల్లో వెంకటగిరి రూరల్ మండలం, బాలాయపల్లి, దక్కిలి మండలాల నుంచి సుమారు 26 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పారవోలు నాని జట్టు – అమ్మపాళెం నవీన్ జట్టు తలపడ్డాయి. విన్నర్‌గా పారవోలు జట్టు, రన్నర్‌గా అమ్మపాళెం జట్టు నిలిచాయి. పోలిబోయిన రాంప్రసాద్, శివకుమార్, అద్దం నవీకుమార్ ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత అక్కుపల్లి సుబ్బరామయ్య, గుర్రం రవి, రాజారెడ్డి, ధర్మానాయుడు విన్నర్‌కు రూ.10,116, రన్నర్‌కు రూ.6,116 నగదు, షీల్డ్, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.



దక్కిలి: విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు



వెంకటగిరి: విజేతలకు బహుమతులందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత సుబ్బరామయ్య